NATIONAL CENTRE FOR SCHOOL LEADERSHIP

NCSL

Every Child Learns
Every School Excels

పాఠశాల నాయకత్వ జాతీయ కేంద్రం

## పాఠశాలనాయకత్వ అభివృద్ధి జాతీయకేంద్రం





# జాతీయ కార్యక్రమ రూపకల్పన

# మరియు

# పాఠ్య ప్రణాళికా చట్రం

విద్యాప్రణాళిక మరియు పరిపాలన జాతీయ సంస్థ

## బృంద సభ్యులు

రశ్మి దివాన్

సునీతా ఛుగ్

కశ్యపి అవస్థి

సుబిత సి.వి.

ఎన్. మైథిలి

సీమాసింగ్

శ్రేయ తివారి

జి.ఎస్. నేగి

చారుస్మితా మాలిక్

దారాక్షణ్ పర్వీన్

మోనికా బజాజ్

పాఠశాల నాయకత్వ జాతీయ కేంద్రం

# జాతీయ కార్యక్రమ రూపకల్పన
# మరియు
# పాఠ్య ప్రణాళికా చట్రం

విద్యాప్రణాళిక మరియు పరిపాలన జాతీయ సంస్థ

విద్యాప్రణాళిక మరియు పరిపాలన జాతీయ సంస్థ (NIEPA)
(విశ్వవిద్యాలయ గ్రాంట్ల సంఘం చట్టం, 1956 సెక్షన్ 3లో భారత ప్రభుత్వంచే ప్రకటించబడినది)

**ప్రచురణ హక్కులు** : విద్యాప్రణాళిక మరియు పరిపాలన జాతీయ సంస్థ

**ప్రథమ ముద్రణ** : ఫిబ్రవరి 2014
**తెలుగు అనువాదం :** సెప్టెంబర్ 2018

**ప్రచురణ కర్త :** రిజిస్ట్రార్, విద్యాప్రణాళిక మరియు పరిపాలన జాతీయ సంస్థ (NIEPA)
17–బి, శ్రీ అరబిందో మార్గ్, న్యూఢిల్లీ – 110016

# పీఠిక

మన దేశంలో పాఠశాలవ్యవస్థ గత కొన్ని సంవత్సరాలుగా మునుపెన్నడూ లేనంత అపరిమితమైన విస్తరణను కలిగి ప్రాథమిక విద్య దాదాపుగా సార్వత్రికమైంది. అంతేకాక మాధ్యమిక విద్య కూడా సార్వత్రిక దిశవైపు వేగంగా సాగుతోంది. ఈ పరిణామాత్మక విస్తరణ, పిల్లల భాగస్వామ్య స్థాయిలపై పరిగణింపదగ్గ ప్రభావం చూపినా కూడా నాణ్యతా ప్రమాణాలు చేరుకోవడం మాత్రం ఇంకా మిగిలేవుంది. నాణ్యతను కేవలం స్థూలస్థాయి వ్యూహాల ద్వారా మాత్రమే సాధించలేమనే వాస్తవావగాహన పెరుగుతూవుంది. మన దృష్టిని వ్యవస్థాగత సంస్కరణల నుండి పాఠశాల స్థాయి ఆచరణల వైపుగా మరల్చాల్సిన ఆవశ్యకత వుంది.. 1.5 మిలియన్‌లకంటే ఎక్కువగా గల పాఠశాలలతో పనిచేయటమంటే తేలికకాదు. దీనికోసం ఎటువంటి కేంద్రీకృత చర్యలూ పనిచేయవు. ప్రతి పాఠశాలను ఉత్పాదక అభ్యసన సంస్థగా మార్చుదానికై స్థానిక ఆసక్తిదాయకుల ప్రత్యక్ష భాగస్వామ్యం మరింత పెరగాల్సిన ఆవశ్యకతవుంది. ఇదియే ఈ విధానపత్రములో యివ్వబడిన 'పాఠశాల నాయకత్వ అభివృద్ధి జాతీయ కార్యక్రమం' యొక్క ప్రధాన ఉద్దేశం. ఈ బృహత్‌కార్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అతిముఖ్యమైన స్థానాన్ని ఆక్రమిస్తారనేది నిర్వివాదాంశం.

ఈ పత్రములో సమర్పించబడిన కార్యక్రమ రూపకల్పన మరియు పాఠ్య ప్రణాళికాచట్రం ప్రతి పాఠశాలలో జరగాల్సిన మార్పులు మరియు అభివృద్ధి కోసం చేపట్టాల్సిన మౌలిక సూత్రాన్ని స్పష్టపరుస్తాయి. నాయకత్వ అభివృద్ధికై పరిశోధన మరియు సంస్థాగత అనుసంధాన పనితీరుతో కూడిన సామర్థ్య నిర్మాణ కార్యక్రమాలను చేర్చి పరిపూర్ణత సాధించాల్సిన అవసరాన్ని ఈ పత్రం సూచిస్తుంది. అంతేకాక పాఠశాల వ్యవస్థలో నాయకత్వ సామర్థ్యాలను అభివృద్ధి చేయటానికి అవసరమైన అంశాలను, ప్రక్రియలను ఒక స్పష్టతగల రీతిలో తెలుపుతుంది. ఈ ప్రణాళిక అన్ని చర్యలలో అభ్యాసకుడు, బోధన మరియు అభ్యసనల ను ముఖ్యకేంద్రంగా నిలుపుతుంది. ఈ ప్రణాళిక జాతీయ, రాష్ట్రస్థాయిల్లో చాలామంది విషయనిపుణులు, క్షేత్రస్థాయి అధికారులను ఒకచోట చేర్చి పలు సంప్రదింపుల అనంతరం అభివృద్ధి చేయబడింది. ఇది మన పాఠశాలలు పనిచేసే బహుళ విభిన్న సందర్భాలు, పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని కేవలం పాఠశాల నాణ్యతా అంశాలనే కాక, సమానత్వపు అవసరాలను కూడా పరిగణలోకి తీసుకుంటుంది. ఏ విధాన పత్రమైనా పాఠశాల వ్యవస్థ యొక్క మారుతున్న అవసరాల దృష్ట్యా స్పందనాత్మకంగా, గతిశీలంగా వుండాలి. ఈ ప్రణాళికను దేశవ్యాప్తంగా అమలు చేస్తున్న తరుణంలో ఇది పాఠశాల నాయకత్వ జాతీయ కేంద్రం పనితీరును మార్గదర్శనం చేయగలదు.

ఈ విధానపత్ర రూపకల్పనలో కృషిచేసిన పాఠశాల నాయకత్వ జాతీయ కేంద్రబృంద సభ్యులకు అభినందనలు. ఈ పత్రం రాష్ట్రప్రభుత్వ అధికారులకు, పాఠశాల నాయకులకు మరియు పాఠశాల నాయకత్వ అభివృద్ధితో సంబంధం వుండే ఎంతో మందికి ఉపయుక్తంగా వుండగలదని ఆశిస్తున్నాను.

క్రొత్తఢిల్లీ
ఫిబ్రవరి 14, 2014

**ఆర్. గోవింద**
ఉపకులపతి

## అనువాదక బృందం

**టి.వి. శ్రీనివాసులు,** ప్రధానోపాధ్యాయులు,
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జొన్నగిరి, కర్నూలు

**డా॥ హెచ్. శిరీష,** ప్రధానోపాధ్యాయులు
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, భట్టుగూడ, నల్లగొండ

**డా॥ ఎస్. తిరుమల చైతన్య,** లెక్చరర్,
జిల్లా విద్యా శిక్షణ సంస్థ, శ్రీకాకుళం

## సలహాదారులు

**డా॥ జి. నరసింహారెడ్డి,** లెక్చరర్
ఎస్.సి.ఇ.ఆర్.టి., ఆంధ్రప్రదేశ్

**కె. కృష్ణ మోహన్ రావు,** ప్రొఫెసర్
ఎస్.సి,ఇ.ఆర్.టి. తెలంగాణ

**డా॥ ఎన్. మైథిలి,** నేషనల్ కో-ఆర్డినేటర్
నేషనల్ యూనివర్శిటి ఆఫ్ ఎడ్యుకేషనల్ ప్లానింగ్ మరియు అడ్మినిస్ట్రేషన్

## ప్రధాన సలహాదారులు

**శ్రీమతి ఎమ్.ఎస్.ఎస్. లక్ష్మీవాట్స్**
**సంచాలకులు**
రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణా సంస్థ, ఆంధ్రప్రదేశ్

**శ్రీ ఎస్. జగన్నాథరెడ్డి**
**సంచాలకులు**
రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణా సంస్థ, తెలంగాణ

# కృతజ్ఞతలు

పాఠశాల నాయకత్వ అభివృద్ధి కేంద్రం భారతీయ పాఠశాలల ప్రధానోపాధ్యాయులలో నాయకత్వ లక్షణాల ను పెంపొందించటం కోసం కృతనిశ్చయంతోవుంది. ఈ ప్రయత్నంలో తొలి దశగా పాఠశాల నాయకత్వ అభివృద్ధిని కేంద్రంగా చేసుకొని జాతీయ కార్యక్రమాన్ని రూపకల్పన చేయటం. పాఠ్యప్రణాళికా చట్రాన్ని మరియు కరదీపికను తయారుచేయడంపై దృష్టి సారించింది.

ఈ కేంద్రం పాఠశాల నాయకత్వ అభివృద్ధి ద్వారా పాఠశాల ప్రధానోపాధ్యాయులతో వృత్తిపరత్వ అభివృద్ధికి నూతనద్వారాలు తెరిచింది. ఇది సంప్రదాయ నమూనాలో జరిగే శిక్షణకన్నా భిన్నమైనది.

ఈ కార్యక్రమ అభివృద్ధిలో ఎన్.సి.ఎస్.ఎల్.కు నిరంతర తోడ్పాటు, మార్గదర్శకత్వం మరియు ప్రోత్సాహం ఇచ్చిన కేంద్ర మానవ వనరుల మంత్రిత్వశాఖ వారికి సర్వదా కృతజ్ఞతలు .

ఈ కరదీపిక రిసోర్స్‌పర్సన్‌లకు, విషయ నిపుణులకు సౌకర్యకర్తలకు మరియు వృత్తపరత్వ సంస్థలకు 10 రోజుల ముఖాముఖి కార్యక్రమ నిర్వహణకు దీనితోపాటు క్షేత్రస్థాయి సహకారం, శిక్షణ, సలహాల ను యిచ్చుటకు మార్గదర్శకత్వం యిస్తుంది. యిది పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఒక సంవత్సరకాల నాయకత్వ అభివృద్ధి మరియు నిమగ్నతతో విజయవంతంగా పూర్తిచేయుటకు సహకరిస్తుంది. ఈ కరదీపిక రూపొందడంలో తమ సహాయాన్ని అందించిన రాష్ట్ర వనరుల బృంద సభ్యులకు, ఆచరణ కర్తలకు ధన్యవాదాలు. క్షేత్రస్థాయిలో అమలు జరుగునప్పుడు మరింత మంచి పరిపుష్టిని పొందగలరని ఆశిస్తున్నాం.

ఈ కార్యక్రమ రూపకల్పనలో జరిగిన అనేక సమావేశాలు, చర్చల్లో భాగస్వాములైన మా మెంటార్లు మరి యు జాతీయ వనరుల బృంద సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు.

ఈ కేంద్రం, ఎన్.సి.టి.ఎల్.ఎ., యు.కె. లోని సహచరులతో అతి సన్నిహితంగా పనిచేయగలిగింది. అందునా ముఖ్యంగా పాఠశాల నాయకత్వ అభివృద్ధిలో కన్సల్టెంట్స్‌గా ఉన్న డా. రాబిన్ ఆర్ట్ ఫీల్డ్ మరియు డా. రశ్మీ సిన్హా గార్లకు వారి విలువైన సలహాలు మరియు రచనలకు ధన్యవాధాలు. వీరు మన జాతీయ వనరుల బృంద సభ్యులుగా కూడా వ్యవహరించారు.

రాత్రి, పగలు నిరంతర శ్రమకోర్చి సాంకేతిక విషయాలను పరిశీలిస్తూ కరదీపికను రూపకల్పనచేయుటలో పాత్ర పోషించిన శ్రీ అతానురాయ్, శ్రీ రాజేష్ హాండా మరియు శ్రీ బీరేంద్రసింగ్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు. వీరి సమయానుకూల సహకారం వల్లనే ఈ కరదీపిక సకాలంలో వెలువరించడం జరిగింది.

శ్రీ సోమనాథ్ సర్కార్, శ్రీ అమిత్ సింఘాల్, శ్రీ ప్రమోద్ రావత్, న్యూపా ఎడిటింగ్ మరియు పబ్లికేషన్ బృంద సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు.

తెలుగులో అనువాద ప్రక్రియకు సహాయ సహకారాలందించిన ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శులకు మరియు పాఠశాల విద్యాశాఖ సంచాలకుల వారికి కృతజ్ఞతలు. అనువాద

ప్రక్రియను పర్యవేక్షించిన తెలంగాణా మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా పరిశోధనా శిక్షణా సంస్థల సంచాలకులు శ్రీ జగన్నాథరెడ్డి, శ్రీమతి ఎమ్.ఎస్.ఎస్. లక్ష్మీవాట్స్ గారికి ధన్యవాదాలు. అనువాద ప్రక్రియకు నిరంతర తోడ్పాటునందించిన డా. మైథిలి గారికి మరియు కోఆర్డినేటర్లుగా వ్యవహరించిన ప్రొ. కృష్ణమోహన్ మరియు డా. జి. నరసింహారెడ్డిగార్లకు అభినందనలు. అనువాద ప్రక్రియలో పాల్గొన్న బృందానికి మరియు శ్రద్ధతో ఎడిటింగ్ చేసి అధిక సమయాన్ని కేటాయించిన శ్రీ ఎస్. తిరుమల చైతన్య, ఉపన్యాసకులు మరియు డా. హెచ్. శిరీష ప్రధానోపాధ్యాయులకు అభినందనలు. మాడ్యూలును అందంగా శ్రద్ధగా రూపొందించడంలో అత్యంత శ్రమకోర్చి డి.టి.పి. గావించిన ఆర్. మధుసూధనరావు మరియు శ్రీ యం.డి. సలీముద్దీన్ గారికి కృతజ్ఞతలు.

# విషయసూచిక


**పీఠిక** III

**కృతజ్ఞతలు** V

**1. పరిచయము** **1**

పాఠశాల నాయకత్వ అభివృద్ధి జాతీయ కేంద్ర 2

**2. కార్యాత్మక చట్రము** **4**

జాతీయ స్థాయిలో 4

రాష్ట్ర స్థాయిలో 5

**3. పాఠశాల నాయకత్వ కార్యక్రమం కోసం ఒక విధానం** **6**

అంశం-1 : పాఠ్యప్రణాళిక మరియు సామగ్రి అభివృద్ధి 6

అంశం - 2: సామర్థ్య నిర్మాణము 7

అంశం - 3: సంస్థాగత నిర్మాణము అనుసంధానం 9

అంశం - 4: ప్రణాళిక మరియు అభివృద్ధి 10

**4. పాఠశాల నాయకత్వ అభివృద్ధి కొరకు పాఠ్యప్రణాళికా చట్రం** **11**

చేరాల్సిన గమ్యం 12

మార్గదర్శక సూత్రాలు 12

పాఠ్యప్రణాళిక అమలు 12

**5. ప్రధానక్షేత్రాలు** **13**

ప్రధానక్షేత్రం 1: పాఠశాల నాయకత్వ దృక్పథం 15

ప్రధానక్షేత్రం 2: స్వీయ అభివృద్ధి 17

ప్రధానక్షేత్రం 3: బోధనాభ్యసన ప్రక్రియల్లో అభిలషణీయ మార్పు 18

ప్రధానక్షేత్రం 4: బృందాల నిర్మాణం - నాయకత్వం 20

ప్రధానక్షేత్రం 5: నవకల్పనల కు నేతృత్వం 21

ప్రధానక్షేత్రం 6: భాగస్వామ్యాలకు నేతృత్వం 22

ప్రధానక్షేత్రం 7: పాఠశాల నిర్వహణకు నేతృత్వం 24

**ప్రత్యేక దృష్టి క్షేత్రాలు** **24**

విషయ సామగ్రి - అభివృద్ధి : అనుగుణ్యతలు మరియు సందర్భానుగుణ పదసంచయం

అబ్రివేషన్స్ **27**

# పరిచయం

ఇంతకు మునుపెన్నడూ లేనంతగా ప్రస్తుతం పాఠశాలలు ప్రజా క్షేత్రంలోకి వచ్చాయి. అందుకని జ్ఞాన సాధికార సమాజం యొక్క ఆకాంక్షలను తీర్చడానికి పాఠశాలలు పురోగమన రూపాంతరం చెందడం అనివార్యమైంది. 'పాఠశాలలు మారాలి' అనే మార్పు సత్యం. కార్యనిర్వాహకులుగా, నాయకులుగా పాఠశాల నాయకులపై అధిక బాధ్యతను పెడుతుంది. భారతదేశంలోని హక్కుల ఆధారిత విధానాల వలన క్రమానుగత పాఠశాల నాయకత్వ అభివృద్ధి ఇంకా ఎక్కువ ప్రాముఖ్యతను కలిగియుంటుంది.

'హక్కుల ఆధారిత' విధానాల ద్వారా విద్య అనేది అందరికీ సమాన అందుబాటులో నాణ్యమైన, ఆహ్లాదకర వాతావరణంలో అభ్యసించే హక్కులను కలిగి ఉంటుంది. ఈ హక్కుల ఆధారిత విధానం నెరవేర్చడం అనేది, పాఠశాలలో మార్పుకై పనిచేసే సమర్థ నాయకత్వంపై ఎక్కువగా ఆధారపడి ఉంటుంది.


పరిమిత వనరులు, తల్లిదండ్రులు మరియు సమాజం నుండి పెరిగిన ఆకాంక్షల వలన, క్లిష్టమైన పరిస్థితులలో పనిచేస్తున్న పాఠశాలలకు 'నాయకత్వం' ఇంకా ముఖ్యమైనది. దీని వలన ప్రస్తుతం నెలకొనియున్న పరిస్థితులలో పాఠశాలకి అందుబాటులో ఉన్న అవకాశాలను, ఎదుర్కొనే సవాళ్ళను విమర్శనాత్మకంగా పరిశీలించడానికి అవసరమైన నైపుణ్యాలను, జ్ఞానాన్ని పాఠశాల నాయకులకి ఎక్కువగా సమకూర్చాలి. ఈ నేపథ్యంలో పాఠశాల నాయకులలో, ఉపాధ్యాయులలో, విద్యార్థులలో సృజనాత్మకతను, నవకల్పనలను ప్రోత్సహించి, పాఠశాలలను ఉన్నత ప్రమాణ కేంద్రాలు (Centers of Excellence) గా మార్చే నిర్మాణాలు, ప్రక్రియలు అవసరం.

పాఠశాల అనేది ఒంటరిగా వుండే పరిస్థితి వుండదు. అది ఉన్న సమాజపు రాజకీయ, సామాజిక, ఆర్థిక, మత, సాంస్కృతిక రీతులను ప్రతిబింబిస్తుంది. కాబట్టి, పాఠశాలలను ఉన్నత ప్రమాణ కేంద్రాలుగా మార్చాలనే లక్ష్యం కలిగిన 'పాఠశాల నాయకత్వ కార్యక్రమంలో' సహితం ఈ సామాజిక కోణాన్ని విస్మరించడం కష్టం.

ఇది నాయకత్వ పాత్రలో పూర్తి మార్పుని ఆశిస్తుంది. ఈ పాత్ర పరిపాలన, కార్యనిర్వహణ బాధ్యతలను దాటి పాఠశాలల్లో మార్పుకి అవసరమైన సక్రియాత్మక ఆచరణలని ఆశిస్తుంది. ఈ అవగాహనతోనే, పాఠశాల నాయకులు ఈ మార్పు ప్రక్రియలో ముఖ్యపాత్ర పోషించేవారిగా పరిగణించబడుతున్నారు. కావున, పాఠశాలలో మార్పుని తేవడంలో మొదటి అడుగు పాఠశాల నాయకుల సామర్థ్యాలను పెంపొందించేదిగా ఉండాలి. ఇది సాంప్రదాయక శిక్షణా నమూనాలకు భిన్నంగా, పాఠశాలల నిజ జీవిత సవాళ్ళను ఎదుర్కొనేలా దీర్ఘకాల అభివృద్ధి నమూనాగా ఉండాలి. ఈ దిశలో పాఠశాల నాయకత్వ అభివృద్ధిని (ఎస్.ఎల్.డి.), పాఠశాలల నాయకుల సామర్థ్యాలను దీర్ఘకాలికంగా, నిరంతరంగా పెంపొందించడానికి, దేశవ్యాప్తంగా పాఠశాల విద్య అన్ని స్థాయిలలో ప్రారంభించింది.

## పాఠశాల నాయకత్వ జాతీయ కేంద్రం

పాఠశాల నాయకత్వ జాతీయ కేంద్రం అనేది ‘ నాయకత్వ అభివృద్ధి’ ద్వారా సాధారణ పాఠశాలలను అత్యున్నత ప్రమాణాలుగల పాఠశాలలుగా రూపాంతరం చెందిస్తూ తద్వారా మొత్తం పాఠశాల వ్యవస్థలో ఒక చక్కటి పురోగతిని సాధించాలనే ముఖ్య లక్ష్యంతో ఏర్పాటు చేయబడింది. కాబట్టి పాఠశాల నాయకులను, పాఠశాల పురోగమన మార్పులకు సంసిద్ధులుగా చేయటమే జాతీయ కేంద్రం యొక్క నాయకత్వ ప్రధానంగా చెప్పాలి. ఇది అందరి భాగస్వామ్యంతో మరియు పాలకుల (Administrator) నిరంతర సమన్వయ కృషితో కూడుకున్న అంశం. మన దేశ పాఠశాల విద్యకు సంబంధించిన ఈ ఉదాత్త అంశాన్ని ఒక సమగ్ర రీతిలో సృష్టించాలని పాఠశాల నాయకత్వ జాతీయకేంద్రం అభిలషిస్తోంది.






నాయకత్వ అభివృద్ధి జాతీయ కేంద్రం 'నాయకత్వ అభివృద్ధి కార్యక్రమం' ద్వారా దేశంలోని విభిన్న ప్రాంతాలలో వున్న పాఠశాలల వైవిధ్యతలను స్పృశించేందుకు ఒక సమర్ధమైన నమ్యత (ఖీశ్రీవఞఱఅఎశ్రీవ) గల కార్యక్రమ చట్రాన్ని రూపొందించింది. విభిన్న భౌగోళిక ప్రాంతాలు, యాజమాన్యాలు, అనేక పరిమాణాలు, రకాలతోకూడిన ప్రాథమిక స్థాయి నుండి మాధ్యమిక, ఉన్నత మాధ్యమిక స్థాయి వరకూ గల పాఠశాలలను తరచిచూసి భాగస్వాములను చేయాలనే దార్శినికతను కలిగివుంది. పాఠశాల నాయకత్వ జాతీయ కేంద్రం యొక్క దార్శినికత మరియు బృహత్‌కార్యక్రమం దేశంలోని ప్రతి పాఠశాలలో పురోగమన మార్పును సాధించాలనే తపనను విస్పష్టంగా తెలియజేస్తాయి.

## దార్శనికత

**ప్రతి బాలుడు/బాలిక అభ్యసించడం మరియు ప్రతి పాఠశాల, అత్యున్నత శిఖరాలను అందుకునేటట్లుగా పాఠశాల యందు పురోగమన మార్పులు చేయగల నూతన తరం నాయకులను అభివృద్ధి చేయడం.**

## బృహత్ కార్యం


సంస్థాగత నిర్మాణం ద్వారా నాణ్యతగల విద్యను అందించటంకోసం పాఠశాలస్థాయిలో నాయకత్వ సామర్థ్యాన్ని పెంపుదల చేయటం.





# కార్యాత్మక చట్రము

కొత్త తరం నాయకులను తయారుచేయడం ద్వారా పాఠశాలలు రూపాంతరం చెందాల్సిన విధాన్ని అవగాహన చేసుకోవటానికిగాను, పాఠశాల నాయకత్వ జాతీయకేంద్రం, కేంద్ర, రాష్ట్ర సంస్థల బృందం యొక్క శక్తిని వినియోగించడం ద్వారా అభ్యసన అనుభవాలను సంగ్రహపరచడం జరుగుతుంది. వీటిని క్లుప్తంగా క్రింద వివరించడం జరిగింది.




## జాతీయస్థాయిలో

పాఠశాల నాయకత్వ జాతీయ కేంద్రం, విద్యాప్రణాళిక మరియు పరిపాలన జాతీయ విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ గారైన ప్రొ.ఆర్.గోవింద గారి నేతృత్వంలో నిర్వహించబడుతోంది. అంతేకాక జాతీయ సలహా బృందం, జాతీయ వనరుల బృందం మరియు మెంటార్లు అని పిలువబడే నిపుణుల బృందం యొక్క విలువైన మార్గదర్శకత్వంలో నిర్వహించబడుతున్నది. న్యూపాలోని పాఠశాల నాయకత్వ జాతీయ కేంద్ర బృందం, జాతీయస్థాయిలో పాఠశాల నాయకత్వ అభివృద్ధి యొక్క అన్ని అంశాలపై కృషిచేస్తోంది. అలాగే బోధన మరియు నాయకత్వ జాతీయ కళాశాల, నాటింగ్ హాం.యు.కె. లాంటి అంతర్జాతీయ భాగస్వామ్యులతో సన్నిహితంగా కలిసి పనిచేస్తోంది.

### రాష్ట్రస్థాయిలో

తన కార్యక్రమాలను, అవసరాలకు అనుగుణంగా మరియు రాష్ట్ర జాతీయ స్థాయిల్లోని తన భాగస్వామ్యులందరినీ నిమగ్నమయ్యేటట్లుగా చేయటం పాఠశాల నాయకత్వ జాతీయకేంద్రం యొక్క పని విధానంగా వుంటుంది. రాష్ట్ర నాయకత్వ అభివృద్ధి కార్యక్రమం అమలు అన్నది రాష్ట్రంలో అనుసంధానించబడిన వివిధ సంస్థల ద్వారా జరుగుతుంది. దీనికోసం రాష్ట్రంలోని భాగస్వామ్యులు, రాష్ట్ర వనరుల బృందం అని పిలువబడే ఒక కోర్ బృందంగా ఏర్పడడం జరుగుతుంది. ఈ బృందం రాష్ట్ర అవసరాలకు అనుగుణమైన కార్యక్రమాలను మరియు విషయసామగ్రిని రూపొందించడం, సామర్థ్య నిర్మాణ కార్యక్రమాలకు సహకారం అందించడం మరియు పాఠశాల అభివృద్ధి జాతీయ కేంద్రానికి అనుసంధానంగా వుండే నాయకత్వ అకాడమీల కోసం నిపుణుల సమూహాన్ని అభివృద్ధి చేయడం మొ॥ కార్యక్రమాలను చేపట్టాలని ఆశిస్తుంది. జాతీయ కేంద్రం యొక్క కార్యక్రమాలకు ఈ అకాడమీలు, రాష్ట్ర వనరుల బృందాలు సహకారం అందిస్తాయి. అలా ఈ కార్యక్రమం వల్ల 'అన్ని రాష్ట్రాల్లో' వృత్తిపర అభ్యసన సమాజాలు అభివృద్ధి చేయబడి, జాతీయకేంద్ర అనుసంధానంతో సింపోజియాలు, సెమినార్‌లు మరియు మాడ్యులర్ కోర్సుల ద్వారా నిరంతర వృత్తిపర అభివృద్ధికి దోహదపడుతుంది.

# పాఠశాల నాయకత్వ కార్యక్రమం కోసం ఒక విధానం

పాఠశాల నాయకత్వ జాతీయకేంద్రం నాయకత్వ అభివృద్ధి ద్వారా దేశవ్యాప్తంగా భిన్నత్వంగల పాఠశాలలను తరచి చూడగల సామర్థ్యంతో నవ్యత గల కార్యక్రమచక్రాన్ని ఆశిస్తోంది. ఈ కార్యక్రమం వివిధ యాజమాన్యాలు, భౌగోళిక ప్రదేశాలు, పరిమాణాలు మొదలగు అనేక నేపథ్యాల ంగల ప్రాథమిక, మాధ్యమిక, మాధ్యమికోన్నత పాఠశాల కోసం కృషిచేయాలనే దార్శనికతను కలిగి వుంది. హక్కుల–ఆధారిత ఉపగమము రీత్యా ఈ కార్యక్రమం ఒక ప్రత్యేక గుర్తింపును కలిగి వుంది. ఎన్.సి.ఎస్.ఎల్., పాఠ్యప్రణాళిక – సామగ్రి అభివృద్ధి, సామర్థ్య నిర్మాణం, అనుసంధానం – సంస్థాగత అభివృద్ధి మరియు పరిశోధనా – అభివృద్ధి అనే నాలుగు అంశాల ద్వారా పాఠశాల నాయకత్వ అభివృద్ధిని సాధించాలనే భావనను కలిగివుంది.

పాఠ్యప్రణాళిక మరియు సామగ్రి అభివృద్ధి అనే అంశం రాష్ట్ర వనరుల బృందం మరియు పాఠశాల నాయకుల సామర్థ్య నిర్మాణానికి పునాదివేస్తుంది. అనుసంధానం మరియు పరిశోధనలు అనేవి సమాంతర ప్రక్రియలుగా పరిగణింపబడతాయి. ఇవి రిసోర్సు నిపుణులు మరియు పాఠశాల నాయకులను ఒకటిగా చేసి నాయకత్వ ప్రక్రియలను అభివృద్ధిచేయటం, అమలుచేయటం, అధ్యయనం చేయటం గూర్చి కృషిచేస్తాయి. ఈ ముఖ్యక్షేత్రాలయొక్క పరస్పరాధారితను గురి స్తూ, పాఠ్యప్రణాళికాభివృద్ధి, క్షేత్రశోధనలు, సమీక్ష మరియు పరిపుష్టిల మధ్య సమన్వితశక్తిని పెంపొందించేలా ఈ కేంద్రం యొక్క కార్యక్రమాలు రూపొందించబడ్డాయి. ఇది తిరిగి విద్యారంగంలో పనిచేసే వారందరికి ఉపయుక్తంగా ఉండేలా నూతన జ్ఞాన నిర్మాణం, రూపచిత్రణ, కార్యక్రమ అభివృద్ధి, వస్తుసామగ్రి సృష్టి, కార్యాచరణ ప్రణాళికలకు దోహదపడుతూ పాఠశాల నాయకులతో ఉద్భవించే వృత్తిపర అభ్యసన సమాజాలకు (పి.ఎల్.సి.) సహకారం అందిస్తుంది.

## అంశం (భాగం) – 1 : పాఠ్యప్రణాళిక, సామాగ్రి అభివృద్ధి:

పాఠశాల నాయకత్వ ప్రణాళికా చట్రం, 21 వ శతాబ్దపు సవాళ్ళు మరియు పాఠశాలల నేపథ్యంలో, మారుతున్న ప్రధానోపాధ్యాయుల పాత్రలని ప్రతిబింబించే సమగ్రమైన, నవ్యత గల పత్రం. ఈ చట్రం పాఠశాల నాయకత్వ భావనలు, ఆచరణలకు సంబంధించిన ఆరు ప్రధాన క్షేత్రాల చుట్టూ నిర్మించబడింది. విద్యావేత్తలు, విద్యారంగంలో క్రియాశీలకంగా పనిచేస్తున్నవారితో జాతీయస్థాయిలో సంప్రదింపుల తర్వాత ఈ పత్రం అభివృద్ధి చేయబడింది. అంతేకాక, క్షేత్రస్థాయి మూలాల అవసరాలు, వాస్తవ స్థితులను పరిగణలోకి తీసుకుంటూ ఎనిమిది రాష్ట్రాలలోని రాష్ట్ర వనరుల బృంద సభ్యులు దీనిని సరిచూసి, సరళం చేసారు. భారతీయ పాఠశాల వ్యవస్థలోని

సుసంపన్న విభిన్నతలను గుర్తిస్తూ, ఈ పాఠ్యప్రణాళికా చట్రం వివిధ రాష్ట్రాల భిన్న సందర్భాలకు స్థానం కల్పించేలా అనుకూలతను కలిగివుంది.

### లక్ష్యాలు

- ప్రస్తుత మరియు భవిష్యత్తు పాఠశాల నాయకుల కోసం పాఠ్యప్రణాళికల ను అభివృద్ధిచేయడం అవసరాలకు అనుగుణమైన చక్కటి కార్యక్రమాలను నిర్వహించడం.
- పాఠశాల నాయకులకు అవసరమైన సామాగ్రి మరియు వనరులతో భాండాగారాన్ని తయారుచేయడం.
- వివిధ పాఠశాల నేపథ్యాలకు అనుగుణంగా అభ్యసన సామాగ్రిని తయారు చేసి, వాటిని భిన్న విధాలుగా ఉపయోగించుకొనేలా మార్పు చేయడం.

## అంశం 2 : సామర్థ్య నిర్మాణం

సామర్థ్య నిర్మాణ అంశం ప్రాథమికంగా పాఠశాల నాయకులలో నాయకత్వ అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరిస్తుంది. రాష్ట్ర, జిల్లా, మండల, క్లష్టర్ స్థాయి నాయకత్వ బృందాలను నియమిత కాలంలో, కార్యక్రమంలో క్రమబద్ధంగా ఉన్ముఖులను చేయడం ద్వారా, వారిలో సామర్థ్య నిర్మాణం జరిగేలా చేస్తుంది. పాఠ్య ప్రణాళికాభివృద్ధి చట్రంలో వృద్ధి పరచబడిన ప్రధాన క్షేత్రాల నేపథ్యంలో పాఠశాల నాయకుల కోసం సామర్థ్య నిర్మాణ కార్యక్రమం రూపొందించబడి, అవసర ఆధారిత కార్యక్రమాలరూపంలో, సౌకర్యమైన, సమర్ధవంతమైన వాతావరణంలో నిర్వహించబడుతుంది. ప్రక్రియాధారిత సామాగ్రి మరియు ప్రయోగ అనుభవాల ద్వారా కార్యక్రమాన్ని చేరవేయడమన్నది ఇచ్చట ప్రముఖంగా పేర్కొనబడుతుంది. దీని వల్ల ప్రత్యక్ష అనుభవ పూర్వక జ్ఞానం మరియు నైపుణ్యాలు సంపాదించే అవకాశం కలుగుతుంది.

ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా లక్ష్య నిర్దేశిత, విషయ నిర్దేశిత అవసరాల ఆధారంగా రూపొందించబడిన స్వల్పకాల, దీర్ఘకాల పాఠ్యక్రమాల ద్వారా నిర్వహించబడుతుంది. పాఠశాల నాయకులు పాఠశాల అభివృద్ధి ప్రక్రియలను కొనసాగించే రీతిలో నాయకత్వం వహించేలా సామర్థ్య నిర్మాణం చేయడం, మరియు వ్యక్తులు క్రియాత్మకంగా కొత్త రకమైన ఆలోచనలు చేసేలా సహాయపడేటటువంటి నాయకత్వ అభివృద్ధి కార్యక్రమాలు రూపొందించి, నిర్వహించేలా రాష్ట్ర, జిల్లా స్థాయి అధ్యాపకులకు సామర్థ్య నిర్మాణం చేయడం దీని ప్రధాన ఉద్దేశం.

## లక్ష్యాలు

- ప్రస్తుతం కార్యనిర్వాహకులుగానే తమ పాత్రని అర్థం చేసుకుంటున్న పాఠశాల నాయకులను, వారు క్రియాత్మక, నవకాల్పనికులైన నాయకులుగా అర్థం చేసుకునేలా ఆలోచనల్లో మార్పు తీసుకునిరావడం.
- సంబందిత రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో నాయకత్వ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్ళడానికి నిపుణుల సమూహాన్ని తయారు చెయ్యడం.
- బోధనాభ్యసన, వ్యక్తిగత మరియు వృత్తిపర అభివృద్ధి, పాఠశాల వ్యవస్థలో నవకల్పనలు, భాగస్వామ్యం వంటి అంశాలలో పాఠశాల నాయకుల సామర్థ్యాలను నిర్మించడం.
- స్థానిక నాయకత్వాన్ని పాఠశాల నాణ్యతకు దోహదపడేలా సాధికారులను చేయడం.

ఎన్.సి.యస్.ఎల్ నుండి సరియైన మార్గదర్శనం, సహాయం పొందుతూ కార్యక్రమాలను చేరవేయడం రాష్ట్రాల బాధ్యత. ప్రక్రియ ఆధారిత సామాగ్రి ద్వారా, కార్యక్రమంలో పాల్గొనువారు, వారు పొందిన జ్ఞానాన్ని, నైపుణ్యాలను స్వయంగా అన్వయించేలా కార్యక్రమం నిర్వహించబడడం ముఖ్యం. పాఠ్యప్రణాళిక చట్రం, సామగ్రిని రాష్ట్ర నేపథ్యానికి అనుగుణంగా మార్చుకునే అవకాశం ఉంది. ప్రతి రాష్ట్రం నుండి ఎంపిక చేయబడిన విలక్షణమైన నాయకత్వ ఆచరణలని నమోదు చేసి జిల్లాలలో, క్లష్టర్లలో, వివిధ ప్రదేశాలలో నిర్వహించబడు సామర్థ్య నిర్మాణ అభ్యాసాలలో ఉపయోగి ంచాలి. సామర్థ్య నిర్మాణ కార్యక్రమాలు పాఠశాల నాయకత్వ అభివృద్ధి దృక్పథాన్ని విస్తృత్తపరిచి, పాఠశాల నాయకులకు రాష్ట్రబృంద సభ్యులలోని నిపుణులు, సౌకర్యకర్తల ద్వారా ఎక్కడికక్కడ మార్గదర్శనం ఇవ్వబడతాయి.

## అంశం 3 : అనుసంధానం మరియు సంస్థాగత నిర్మాణం

ఎన్.సి.ఎస్.ఎల్. ప్రతి రాష్ట్రంలోని సంస్థలు, వృత్తి నిపుణులు, వ్యక్తిగత నిపుణులని అనుసంధానిస్తూ, రాష్ట్రాలతో దీర్ఘకాలికంగా పనిచేసి, దేశంలోని అన్ని రాష్ట్రాలలో, పిల్లలందరికీ నాణ్యమైన విద్య అందేలా చూడాలనే భావనని కలిగియుంది. దీనికోసం ప్రతి పాఠశాల నాయకత్వంలో అభిల షణీయమైన మార్పు ఎజెండాని అనుసరించాలి. తదనుగుణంగా పాఠశాల నాయకత్వ జాతీయ కేంద్రంలోని కార్యక్రమం ప్రభుత్వ, ప్రభుత్వేతర నైపుణ్య సంస్థలు, ఇప్పటికే ఈ పనియందు నిమగ్నమైన సంస్థలు, ఈ అంశంలో భాగస్వామ్యులుగా ఉండాలనుకుంటున్న రాష్ట్ర సంస్థలు, వనరుల కేంద్రాలు మరియు రాష్ట్ర, జిల్లా, మండల, క్లష్టర్ స్థాయిలో అధికార సంస్థలతో భాగస్వామ్యాన్ని ఏర్పరుచుకుంటూ, ఈ సంస్థల సామర్థ్యాలను క్రమబద్ధంగా అభివృద్ధి చేయడం ద్వారా పాఠశాల నాయకత్వ అభివృద్ధికి తోడ్పడేటట్లు ప్రయత్నిస్తుంది.

ప్రతి రాష్ట్రంలో ఈ కేంద్రం రాష్ట్ర వనరుల బృందం, ఎంపిక చేయబడిన జిల్లాలలోని సహభాగి సంస్థలు, ఒక నోడల్ సంస్థ ద్వారా పనిచేస్తుంది. నోడల్ సంస్థ, ఇతర సహచర సంస్థలతో కలిసి రాష్ట్రస్థాయిలో నాయకత్వ అకాడమి గా ఏర్పడుతుందని ఎన్.సి.యస్.ఎల్.ఊహిస్తోంది. ఈ నాయకత్వ విద్యాశాల అకాడమి కార్యక్రమ అవసరాన్ని బట్టి, సరియైన సంస్థల అందుబాటుని బట్టి, జిల్లా, మండలస్థాయి సంస్థల అనుసంధానం ద్వారా ప్రత్యక్షంగా పనిచేస్తుంది. ప్రతి రాష్ట్రంలో నాయకత్వ అకాడమి రాష్ట్ర వనరుల బృందాలు ఏర్పరచాలనే ప్రతిపాదన ఉంది.

## లక్ష్యాలు

- రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదింపుల ద్వారా నాయకత్వ అకాడమిలను స్థాపించి, ఎన్.సి.ఎస్.ఎల్.కు నాయకత్వ అకాడమిల మధ్య సమన్వయం సాధించడం.
- పాఠశాల నాయకులకు, క్షేత్రస్థాయి అధికారులకు ఎస్.యం.సి. మరియు ఇతర సమాజ సభ్యులకు మధ్య వారధులను ఏర్పరచడం.
- జిల్లా, రాష్ట్ర, ప్రాంతీయంగా పాఠశాల నాయకులతో వృత్తిపర అభ్యసన సమాజాలను తయారుచేయడం. సృష్టించడం, సమిష్టి అభ్యసన అనుభవాన్ని ఏర్పరచడం ద్వారా దేశంలో సమర్థవంతంగా నాయకత్వ అభివృద్ధిని అమలు పరచడం.

నాయకత్వ అకాడమిలను స్థాపించడానికి, అనుసంధానించడానికి రాష్ట్రప్రభుత్వాలతో ఇతర సంస్థలతో చర్చలు, సంభాషణలు మొదలుపెట్టడానికి ఎన్.సి.యస్.ఎల్.నాయకత్వ పాత్రను పోషిస్తుంది. ప్రతి నాయకత్వ అకాడమి రాష్ట్రంలోని వివిధ భౌగోళిక ప్రాంతాలలోని ఉన్నత విద్యా సంస్థలలో ఉంటుంది. ఈ అకాడమిలు రాష్ట్ర/కేంద్రపాలిత ప్రభుత్వాల విద్యా విభాగాలతో, ఎస్.ఆర్.జి.బృందంతో దగ్గరిగా కలిసి పనిచేస్తాయి. నాయకత్వ బృందమంతటితో అకాడమికి దానిలోని సభ్యులైనా, స్థానిక నిపుణులైనా, పాఠశాల నాయకులైనా, వాలంటీర్లైనా, పదవీవిరమణ పొందిన పాఠశాల నాయకులైనా, వృత్తిపరంగా పాఠశాల అభివృద్ధికి పాటుపడే సమాజ సభ్యులైనా సహాయ పడవచ్చు. ఇటువంటి వృత్తిపరంగా ఒక దానితో ఒకటి కలిసి పనిచేసే సమాజాలు అనుసంధానమై వృత్తిపర అభ్యసన సమాజాలుగా (Professional learning Community-PLC) క్లష్టర్, మండల, జిల్లా స్థాయిలో ఏర్పడి, ఉత్తమ ఆచరణలను, పంచుకుంటూ అనుభవ జన్యమైన పరస్పర అభ్యసనాన్ని పెంపొందిస్తాయి. క్రమంగాౖాాజ ల అనుసంధానతను అభివృద్ధిపరిచి, సాధ్యమైనంతగా జిల్లాలు, రాష్ట్రాలు, ప్రాంతాల వ్యాప్తంగా అనుసంధానిస్తూ, పీజూూ తో కూడా అనుసంధానించాలనేది ప్రణాళికగావుంది.

## అంశం – 4: పరిశోధన మరియు అభివృద్ధి

పరిశోధన మరియు అభివృద్ధులు అనేవి పాఠశాల నాయకత్వంలోని నూతన జ్ఞానాన్ని లోతుగా అర్థంచేసుకోవడం మరియు ఆవిష్కరించడానికేకాక పాఠశాల రూపాంతరానికి సహాయపడే పాఠ్యప్రణాళికల వంటి ఇతర అంశాలు రూపుదిద్దుకోవడానికి కూడా అవసరమవుతాయి.

పాఠశాల నాయకత్వ జాతీయ కేంద్రం ఇతర పరిశోధన సంస్థలు, స్వతంత్ర నిపుణుల భాగస్వామ్యంతో సమిష్టి పరిశోధన అధ్యయనాలను చేపడుతుంది.

### లక్ష్యాలు

- **ఉత్తమ నాయకత్వ ఆచరణలను సేకరించడం, నమోదు చేయడం, వ్యాప్తిచేయడం.**
- **భారతీయ నేపథ్యంలో పాఠశాల నాయకత్వ అభివృద్ధి రంగంలో సరికొత్త జ్ఞానానికి దోహదపడటం.**

పాఠశాల నాయకత్వ కార్యక్రమం అంతా పాఠ్య ప్రణాళికా చట్రం మరియు ఒక కరదీపిక ద్వారా మార్గదర్శనం చేయబడుతుంది. తరువాతి భాగంలో పాఠ్యప్రణాళికా చట్రం గూర్చి వివరంగా ఇవ్వబడింది.

# పాఠశాల నాయకత్వ అభివృద్ధి కొరకు విద్యాప్రణాళికా చట్రం

పాఠశాల నాయకత్వ జాతీయ కేంద్రము (NCSL) తన మౌళిక విధులలో ఒక భాగంగా పాఠశాల నాయకత్వ అభివృద్ధి కొరకు విద్యాప్రణాళికా చట్రాన్ని రూపొందించింది. పాఠశాల పురోగమన రూపాంతర ప్రక్రియలో నాయకులు అనేవారు ఒక ప్రధానపాత్ర పోషిస్తారని ఈ చట్రం గుర్తించింది. "ప్రతి విద్యార్థి చదవాలి, ప్రతి పాఠశాల ఎదగాలి" అనే గమ్యాన్ని చేరుటకై జ్ఞానం, నైపుణ్యాలు, బాధ్యతలను స్వీకరించే విశ్వాసం గలవారుగా మరియు "అవును, నేను చేయగలను, నేను చేస్తాను" అన్న దానినుండి "మనం చేయగలము, మనం చేస్తాము" అన్న దృక్పథంలోకి పయనిస్తూ, ప్రతి సమస్యను ఒక సవాలుగా తీసుకునే విధానాన్ని అల వర్చుకునే సాధికారులుగా ప్రధానోపాధ్యాయులను తయారుచేయడం దీని ప్రధాన లక్ష్యం. ప్రధానోపాధ్యాయులు తోటి ఉపాధ్యాయులకు నాయకత్వం వహించడానికి, విద్యార్థుల హక్కుల పై అవగాహన కు ప్రభావవంతమైన సమాజ భాగస్వామ్యాన్ని ఏర్పరచుటకు తమ ఆత్మవిశ్వాసం పెంపొందించుటకు, వ్యక్తిగత మరియు వృత్తిపరమైన నైపుణ్యాలను మెరుగుపరచుకొనుటకు, బోధనాభ్యసన ప్రక్రియలను పెంపొందించుకొనుట కొరకు ఈ ఎన్.సి.యస్.ఎల్ విద్యా ప్రణాళికా చట్రం రూపొందించబడింది.

**ఉద్దేశం:**

విద్యార్థుల అభ్యసన మరియు అభివృద్ధి ధ్యేయంగా పాఠశాలలను పురోగమన రూపాంతరం చెందే విధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులకు తోడ్పడడం.

**మార్గదర్శక సూత్రాలు:**

ప్రతి ప్రధానోపాధ్యాయుడు తన వృత్తిలో పురోగతి, పరిణితి సాధించాలనే కోరికను కలిగి ఉంటారనే నమ్మకంతో ఈ విద్యా ప్రణాళిక రూపొందించబడింది. పాఠశాల నాయకులు భిన్నంగా నేర్చుకుంటారనే ఉద్దేశంతో విషయాన్ని ఏ భాషలోకైనా సులభంగా అనువాదం చేయడానికి వీలైన భాషను ఉపయోగించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు తమ శైలి మరి యు రిథమ్‌ను బట్టి సమాచారాన్ని ఉపయోగించుకోవాలి. పాఠశాల నాయకత్వాన్ని ఆచరించే విధంగా తోడ్పడే సిద్ధాంతపరమైన సూత్రాలు, విషయాలు మరియు ప్రక్రియలు విద్యాప్రణాళికలో పొందుపరచబడ్డాయి.

ప్రధానోపాధ్యాయులకు, పాఠశాల అధికారులకు, సమాజానికి మరియు ఉపాధ్యాయులకు మధ్య జరిగే ప్రతిచర్యలు గతిశీలమైనవని మరియు నిరంతరం మారుతుంటాయనే అవగాహనపై ఈ విద్యాప్రణాళిక రూపుదిద్దుకుంది.

**విద్యా ప్రణాళిక అమలు:**

ఈ ప్రణాళికా చట్రం విద్యా వ్యవస్థలో వస్తున్న నూతన ధోరణులను అమలుపరిచే నాయకులకు సామర్థ్య నిర్మాణానికై భాగస్వామ్య పద్ధతికి ప్రాధాన్యత కల్పించింది. అనుభవపూర్వక అభ్యసనం, మార్గదర్శకత్వం, వివేచనాత్మక ప్రతిస్పందన మరియు క్షేత్రస్థాయి నిమగ్నత అనే పద్ధతులు మరియు ఉపగమాలు ఈ ప్రణాళికా చట్రాన్ని అమలుచేయడానికి ఉపయోగపడతాయి.

# ప్రధాన క్షేత్రాలు

పాఠశాల నాయకత్వాన్ని అభివృద్ధి చేసే దిశగా విద్యాప్రణాళిక 67 ప్రధానక్షేత్రాలపై ఆధారపడి ఉంది. ఇవి నిర్ణయించబడిన లక్ష్యాలను మరియు విషయ రంగాలను కలిగి ఉన్నాయి. ప్రధానోపాధ్యాయులు పాఠశాలలను సరైన పథంలో నడపడానికి మరియు వారి వృత్తిపరమైన అభివృద్ధికి ఈ ఆరు ఏడు అంశాలు ఎంతో అవసరం.



ఈ గమ్యాన్ని చేరుకోవడానికి, పాఠశాల పురోగమన రూపాంతరం మరియు పాఠశాల నాయకుల కీలక పాత్ర గూర్చి పరిపూర్ణ దృక్పథాన్ని ఏర్పాటు చేయుటకై ఈ ఏడు కీలకాంశాలు ఒకదానితో ఒకటి దగ్గరగా ముడిపడి ఉంటాయి. విద్యాప్రణాళిక పాఠశాలను విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధిని సాధించే అభ్యసన సంస్థగా పరిగణిస్తుంది. ఈ ప్రణాళిక పాఠశాల ప్రధానోపాధ్యాయులలో స్వీయ గౌరవం ను అభివృద్ధి చేస్తుంది. అంతేకాక సమానత్వం మరి యు అవివక్షత వంటి విలువలను మార్గదర్శకంగా భావించే స్పందనాత్మక అభ్యాసకులుగా మారేలా ఉత్సాహపరుస్తుంది.

దేశంలోని పాఠశాలల పరిస్థితులు భిన్నత్వాన్ని అనుసరించి, పర్వత ప్రాంతాలు, ఎడారులు, గిరిజన ప్రాంతాలు, అధిక వర్షపాత ప్రాంతాలు, సామాజిక విభేదాలు ఉన్న ప్రాంతాలు, సహజ మరియు మానవ సంబంధ వైపరీత్యాలకు గురయ్యే ప్రాంతాలలో ఉన్న పాఠశాలల విశిష్ట సవాళ్ళను ఆవిష్కరించి, అర్థం చేసుకోవడానికి ఈ చట్రం అవకాశాన్ని కల్పిస్తుంది. వీటితోపాటు చిన్న పాఠశాలలు, బహుళ తరగతి పాఠశాలలు ఎదుర్కొంటున్న సవాళ్ళను కూడా ఈ ప్రణాళిక సమానంగా ఉద్దేశిస్తుంది.

## ప్రధానక్షేత్రం- 1: పాఠశాల నాయకత్వ దృక్పథం

నాయకత్వం మరియు పాఠశాల పురోగమన రూపాంతరంపై దాని ప్రభావాన్ని అర్థం చేసుకోవడానికి ఈ రంగం ప్రయత్నిస్తుంది. ఒక అభ్యసన సంస్థగా, విద్యార్థుల పెరుగుదలను, అభివృద్ధిని పెంపొందించే ప్రదేశంగా, నిరంతర ప్రయోగాలకు, మార్పులకు వేదికగా పాఠశాలను అర్థం చేసుకునేలా ఈ రంగం సహాయపడుతుంది. పాఠశాల మార్పు మరియు రూపాంతరంపై ఈ రంగం దృష్టిసారిస్తుంది.

**లక్ష్యం:**

- **పాఠశాల నాయకత్వాన్ని అవగాహన చేసుకోవడం.**

**యూనిట్ 1: పాఠశాల ఒక అభ్యసన సంస్థ**

- పాఠశాల ఒక సామాజిక సంస్థ
- పాఠశాల అభ్యసన సంస్థ – గతిశీలత
- పాఠశాలలోని ప్రతిచర్యలు ప్రక్రియలు
- పాఠశాల అభ్యసనకు మరియు అభివృద్ధికి వేదిక

**యూనిట్ 2: పాఠశాల నాయకత్వం ; బహుళ పాత్రలు మరియు గుర్తింపులు**

- పాఠశాల నాయకత్వం: బహుళ పాత్రలు మరియు గుర్తింపు
- నాయకుడు ఒక స్వాప్నికుడు
- నాయకుడు మార్పుకు ఆద్యుడు
- నాయకుడు ప్రేరేపకుడు, జీవితకాల అభ్యాసకుడు, ప్రజా కేంద్రకుడు
- నాయకుడు ఆచరణవాది
- నాయకత్వం పాఠశాల ప్రామాణికతను పెంచడంలో దాని ప్రాముఖ్యత

**యూనిట్ 3: పాఠశాల దార్శనికతను రూపొందించడం**

- పాఠశాల రూపాంతరానికి ఉండాల్సిన దార్శనికత
- సందర్భాలను మరియు ఇబ్బందులను అంచనా వేయడం మరియు అవగాహన చేసుకోవడం
- పాఠశాల అభివృద్ధి ప్రణాళిక ద్వారా దార్శనికతను రూపొందించడం / తీసుకురావడం.
- పురోగమన మార్పు: సమీక్ష-పున సమీక్ష

**యూనిట్ 4: మార్పు – అవగాహన**

- పాఠశాల మార్పు – మార్గదర్శక సూత్రాలు: నవీనత, సమానత్వం, నాణ్యత
- పాఠశాల – సమైక్యంగా – ఆలోచనలు, సామర్థ్యాలు పాఠశాల మార్పుకు గమ్యాలు

- వ్యక్తిగత మార్పునందు గతిశీలత–వైఖరులు మరియు చర్యలు, ఆలోచనలు మరియు ప్రతిస్పందనలు, తల్లిదండ్రులతో, ఉపాధ్యాయులతో, సమాజంలోని ఇతర వ్యక్తులతో సమావేశాలు.
- మార్పుతో పనిచేయడం – ఎదురైన సవాళ్ళు – సృష్టించుకున్న అవకాశాలు

**యూనిట్ 5: విద్యార్థి కీలకం/ ప్రథముడు**

- బాల్యాన్ని అర్థం చేసుకోవడం
- విద్యార్థుల సమగ్ర అభివృద్ధి
- పాఠశాలలో విద్యార్థి హక్కులు
- సమానత్వం, అవివక్షత, అందరినీ గౌరవించడాన్ని ఆచరణలో పెట్టుట
- పాఠశాల సురక్షితమైన, భద్రమైన స్థలం

**యూనిట్ 6: పని విధానాలలో రూపాంతరం**

- లక్ష్యాన్ని చేరే దిశగా ప్రయత్నించడం
- బహుళ దృక్పథాలు – అంగీకరణ మరియు స్థానం కల్పించడం.
- అర్థవంతమైన ప్రతిచర్యలకు ప్రక్రియలను కల్పించుట
- మార్పు, దిద్దుబాటు పట్ల విశాలభావం కలిగి ఉండడం
- పంచుకునే దృక్పథాన్ని పెంచుకోవడం

## ప్రధానక్షేత్రం – 2: స్వీయ అభివృద్ధి

సామర్థ్యాలు, వైఖరులు, విలువలకు సంబంధించిన సానుకూల స్వీయ భావనలు పెంపొందించడంపై ఈ రంగం దృష్టిసారిస్తుంది. ప్రతిబింబ ప్రతిచర్యల ద్వారా స్వీయపురోగతి, స్వీయ మరియు ఇతరుల అభివృద్ధికి, నిరంతర అభ్యసనానికి అనుకూలమైన అవకాశాలను సృష్టించడంలో నాయకుడి పాత్ర మొదలైన అంశాలుంటాయి.

**ఉద్దేశం:**

- **స్వీయ అవగాహన, ఇతరులతో మరియు పాఠశాలతో దాని సంబంధం మరియు స్వీయ అభివృద్ధి**

**యూనిట్ 1: స్వీయ అవగాహన**

- తనను తాను అర్థం చేసుకోవడం: ఒక వ్యక్తిగా మరియు పాఠశాలలో ఉపాధ్యాయుడిగా తనను తాను అర్థం చేసుకోవడం.
- ఉద్యోగ జీవితానికి అర్థాన్ని, కారణాన్ని అవగాహన చేసుకోవడం
- సానుకూల స్వీయభావనలు, ఆత్మగౌరవాన్ని పెంపొందించుకోవడం

**యూనిట్ 2 : ఇతరులతో సంబంధాలు**

- పాఠశాల సాంఘిక నేపథ్యంలో తనను తాను గుర్తించడం
- సంఘర్షణాత్మక సన్నివేశాలను ఎదుర్కోవడం
- ప్రభావం మరియు ఆచరణ పరిధి

**యూనిట్ 3: పాఠశాల – నేను**

- స్వీయ అభివృద్ధి లక్ష్యాలు మరియు సంస్థాగత లక్ష్యాల మధ్య సమన్వయం
- పాఠశాల పనితీరుకు సంబంధించి బహుపాత్రల పోషణ
- వృత్తిపరమైన లక్ష్యాలు మరియు ఆచరణల సమన్వయం.

**యూనిట్ 4: వృత్తిపర వ్యక్తిగత అభివృద్ధి**

- ప్రజలతో కలిసి పనిచేయడం – సంబంధాలు
- సాంఘిక అభ్యసన ప్రదేశంగా పాఠశాల మరియు సమిష్టి పురోగతి
- సమిష్టి బాధ్యత భావనను కలిగించడం. సాంఘిక, నైతిక విలువలు:

## ప్రధానక్షేత్రం– 3: బోధనాభ్యసన ప్రక్రియల్లో పురోగమన రూపాంతరం

పాఠశాల వేదికగా విద్యార్థులు కొత్త విషయాలు తెలుసుకునే దిశగా ప్రయత్నిస్తూ, తరగతి గదిని మరింత సృజనాత్మకంగా, విద్యార్థి కేంద్రంగా మార్చే బోధనాభ్యసన సన్నివేశాలను కల్పించే నాయకత్వ సామర్థ్యాలను పెంపొందించే అంశాలు ఈ రంగంలో ఉన్నాయి. అంతిమంగా, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వారి పాఠశాలల్లో బోధనాభ్యసన సన్నివేశాలను మార్చే సామర్థ్యాలను పెంపొందించేలా చేస్తుంది.

**ఉద్దేశ్యం:**

- బోధనాభ్యసన ప్రక్రియను విద్యార్థి కేంద్రంగా, సృజనాత్మకంగా, నిమగ్నతగా రూపాంతరం చెందించడం.

**యూనిట్ 1: పాఠశాల మరియు విద్య యొక్క లక్ష్యం**

- ప్రశ్నించే / తెలుసుకునే జిజ్ఞాసను పెంపొందించడం
- వివేచనాత్మక ఆలోచన కొరకు విద్య
- సాధికారత కొరకు విద్య
- బాధ్యతాయుతమైన పౌరుల తయారీకి విద్య

**యూనిట్ 2: శిశు కేంద్రిత బోధనా పద్ధతిని అవగాహన చేసుకోవడం**

- పెరుగుతున్న శిశువు అవసరాలను తెలుసుకోవడం
- శిశువు జ్ఞానాన్ని పెంపొందించుకునే చురుకైన నిర్మాణాత్మక అభ్యాసకుడు
- ఉపాధ్యాయుడికి మరియు అభ్యాసకుడికి అభ్యసనాన్ని ఆహ్లాదకరమైన, సృజనాత్మక అనుభవంగా చేయడం
- బోధనాభ్యసనలు: ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల సమిష్టి అన్వేషణ ప్రక్రియగా ఉండడం
- సాంఘికపరమైన, సాంస్కృతిక పరమైన విభిన్న సన్నివేశాలను అభ్యసనలో సమీకృతించడం.

**యూనిట్ 3: అనుకూలమైన బోధనాభ్యసన సన్నివేశాలను సృష్టించడం**

- సజీవమైన, ఆకర్షణీయమైన తరగతిగది, పాఠశాల వాతావరణం.
- బోధనాభ్యసన పరికరాలను సృజనాత్మకంగా అమర్చడం
- అభ్యసనావకాశాలను బలోపేతం చేయడం.
- సమీకృత వాతావరణం: పరస్పర గౌరవం, అంగీకారం మరియు ఉమ్మడి గుర్తింపు భావన.
- సురక్షిత, జాగరూకత, ఆర్ద్రతతో కూడిన తరగతి వాతావరణం.

**యూనిట్ 4: తరగతిగది ప్రక్రియల ప్రభావాన్ని పెంచడం**

- పరిశీలన, పర్యవేక్షణ మరియు పరిపుష్టి
- విద్యార్థులలో ప్రత్యక్ష భాగస్వామ్యం మరియు వ్యక్తిగత అభివృద్ధిని పరిశీలించుట
- తరగతిగది కార్యకలాపాల పురోగతిపై సమిష్టి ఆచరణాత్మక ప్రక్రియలు
- శిక్షణ మరియు మంత్రణము (వీశీఅఛ్శీతీఱఅస్త్ర)
- బోధనాభ్యసన ప్రక్రియలో సాంకేతిక పరిజ్ఞానం
- నూతన విషయాలు తెలుసుకోవడానికి ప్రయోగాలను ప్రోత్సహించడం

**యూనిట్ 5: ఉపాధ్యాయుడు - వృత్తిపరమైన పురోగతి**

- ఉపాధ్యాయుడు పాఠశాల మార్పులకు సూత్రధారి
- ఉపాధ్యాయుడిలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడం
- ఉపాధ్యాయుడు: ప్రతిబింబ అభ్యాసకుడు
- తరగతిగదిలో మరియు బయట ఉపాధ్యాయ విద్యార్థి పరస్పర చర్యలను సులభతరం చేయడం
- ఉపాధ్యాయుల సమస్యలను, ఆందోళనలను అర్థం చేసుకోవడం
- ఉపాధ్యాయుల వృత్తిపర అభివృద్ధిని పెంపొందింపజేయుట.

**యూనిట్ 6: భోదనాభ్యసనను సుసంపన్నంగా మార్చడం – తరగతిని దాటి చూడటం.**

- తల్లిదండ్రుల దృష్టితో విద్యార్థిని అర్థం చేసుకోవడం.
- పిల్లవాని అభ్యసనానికి గృహ సహకారం.
- సమాజజ్ఞానం, సృజనాత్మకతల ద్వారా పాఠశాల అనుభవాలను సుసంపన్నం చేయడం.
- తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల మధ్య పరిపుష్టి వలయాన్ని ధృడం చేయుట: పాఠశాల అనుభవాలు మరియు అభ్యసనం
- అభ్యసన ప్రదేశంగా ఇరుగు పొరుగు.

## ప్రధానక్షేత్రం – 4 : బృందాల నిర్మాణం / పురోగమన రూపాంతరం

సమర్ధవంతమైన బృందాలను నిర్మించుటకు మరియు కొనసాగించుటకు కావలసిన నైపుణ్యాలను అందజేయుట, సమూహ గతిశీలత, సహకారాన్ని కొనసాగించడం, కలిసి పనిచేయడం, సంక్లిష్టతను తొలగించుట మరియు అవకాశాలను రూపొందించుకొంటూ బృంద సభ్యులలో వృత్తపరమైన నైపుణ్యాలను మెరుగుపరచుటపై ఈ కీలక రంగం దృష్టి సారించింది.

### ఉద్దేశ్యం

- **బృందాలతో కలిసి పనిచేయుట మరియు సహకారం తీసుకొనుటకై సౌకర్యాలను కల్పించుట.**

**యూనిట్ 1: బృంద నిర్మాణం**

- బృంద సభ్యుల యొక్క బలము మరియు సమర్ధతల అవగాహన
- బృంద గతిశీలతలను అధ్యయనం చేయుట.
- సమన్వయము మరియు సహకారాన్ని క్రమ పద్ధతిలో నిర్మించుట
- సామర్థ్యాలను మరియు బాధ్యతలను జతపరుచుట.

**యూనిట్ 2: జట్టు పనిని అభివృద్ధి చేయుట**

- కలసి ప్రణాళికను రూపొందించుట
- వృత్తిపరమైన చర్యలను సంభాషణలను వేగవంతం చేయుట.
- కలిసి భాగస్వామ్యంతో పనిచేయుట.
- ఫలవంతమైన ఆలోచనలను చర్చించుటకు సిబ్బంది సమావేశాలను వేదికగా చేసికొనుట.
- పునర్విమర్శనము మరియు పరిపుష్టి గురించి చర్చించుట.

**యూనిట్ 3: బృంద నాయకుడిగా ఉండుట**

- ఫలవంతమైన బృంద పని కొరకు అవకాశాలను సృష్టించుట.
- బృందంలో ఉపయోగమైన సమాచార ప్రక్రియలను స్థాపించుట.
- బృందంలో పని నిర్వహణ
- సంక్లిష్టతలను తొలగించుట.

## ప్రధానక్షేత్రం- 5: నవకల్పనల పురోగమనం

నిరంతర మార్పులు మరియు ఆవిష్కరణలతో పాఠశాల నిర్మితిని మరియు కార్యక్రమాలను మార్చేలా తోడ్పడేది ఈ రంగం. సామూహిక ప్రయత్నం (కలిసికట్టుగా) మరియు ఆవిష్కరణల సంస్కృతిని నెలకొల్పడం ద్వారా కొత్త ఆలోచనలకు, చర్యలకు ఆధారాన్నిచ్చే పరిస్థితులను, వ్యవస్థలను, నిర్మాణాలను మరియు ప్రక్రియలను సృష్టించడంపై ఈ రంగం దృష్టి కేంద్రీకరిస్తుంది.

**లక్ష్యం:**

- **నవచర్యల ద్వారా రూపాంతరానికి తోడ్పాటు.**

**యూనిట్ 1: ఆవిష్కరణలు - అభ్యసన సంస్థకు కేంద్రం**

- పాఠశాల ప్రధానోపాధ్యాయుడు: ఆవిష్కరణలకు చోదక శక్తి.
- నూతన/ కొత్త ఆలోచనల అన్వేషణ: సంభాషణ మరియు మేధోమథనం
- ఆవిష్కరణలు: పాఠశాల పురోగతిలో ప్రాముఖ్యత
- సాధారణ చట్రాన్ని దాటి దృష్టి సారించడం

**యూనిట్ - 2: పాఠశాలలో ఆవిష్కరణల సంస్కృతిని నెలకొల్పుట**

- ఆవిష్కరణలను పురికొల్పుట: ప్రయోగాలకు మరియు పరిశోధనకు స్థానాన్ని సృష్టించడం/ కల్పించడం
- సరిపడే వనరులు మరియు విద్యాపరమైన సహకారాన్ని అందేలా చూడడం
- వ్యక్తిత్వంపట్ల గౌరవం మరియు విభిన్న దృక్పథాలకు స్థానం కల్పించడం
- మార్పుకు నిరోధాన్ని గూర్చి అర్థంచేసుకొని బయటపడే ప్రయత్నం చేయడం
- కొత్త ఆలోచనలు మరియు చర్యలకు బహుమతులు మరియు గుర్తింపును ఇవ్వడం
- పాఠశాలలో ఆవిష్కరణలను గుర్తించడం మరియు నమోదుచేయడం

**యూనిట్ 3: నవకల్పనల ద్వారా పాఠశాలను పునస్వాప్నీకరించడం.**

- స్థూల స్థాయిలో పాఠశాల ఆవిష్కరణలు: విద్యాప్రణాళిక క్రమాన్ని మార్చడం, వార్షిక ప్రణాళిక, పని విస్తరణ, కేటాయింపులు, మధ్యాహ్న భోజనం, ఆర్థికలావాదేవీలు మరియు వివరాల సేకరణ, అందుబాటులో ఉన్న వనరుల వాడకం, వార్షిక కార్యక్రమాలు., సమాజంతో సంబంధాలు, సమావేశాలు.
- సూక్ష్మస్థాయిలో పాఠశాల ఆవిష్కరణలు: బోధనాభ్యాసన ప్రక్రియను మెరుగుపరచడం, తరగతి గది వ్యవస్థీకరణ, కాలక్రమ-పట్టిక తయారీ, తరగతి గది నిర్వహణ, పాఠశాల సిబ్బంది మరియు సమాజంలో వ్యక్తులతో సమావేశాలు.
- శాస్త్రవేత్తలుగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, సమాజం.

## ప్రధాన క్షేత్రం 6: భాగస్వామ్య పురోగమనం

పాఠశాలలోని వ్యక్తులతో, పాఠశాల బయట ఉన్న వ్యక్తులకు సంబంధాన్ని నెలకొల్పేదే ఈ రంగం. పాఠశాల మరియు తల్లిదండ్రులు, సమాజంలో వ్యక్తులు, విద్యాశాఖాధికారులు మరియు పరిసరాలలోని ఇతర పాఠశాలలకు మధ్య ఉండవలసిన అర్థవంతమైన సంబంధం యొక్క ఆవశ్యకతపై ఈ రంగం దృష్టి కేంద్రీకరిస్తుంది.

**లక్ష్యం:**

- **పాఠశాల రూపాంతరానికి తల్లిదండ్రులలో, సమాజంలో వ్యక్తులతో మరియు విద్యాశాఖాధికారులతో భాగస్వామ్యాన్ని (సంబంధాలను) అనుకూలించేలా చేయడం.**

**యూనిట్ 1: గృహం, పాఠశాల భాగస్వామ్యం.**

- గృహం, పాఠశాల ప్రతిచర్యలకు స్థానాన్ని కల్పించడం
- అభ్యసన మరియు అభివృద్ధి: ఉపాధ్యాయుల మరియు తల్లిదండ్రుల సంయుక్త బాధ్యత
- తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల వేర్వేరు దృక్పథాలను, ఆకాంక్షలను సమన్వయపరచడం
- పాఠశాల నిర్వహణలో తల్లిదండ్రుల పాత్రను ప్రోత్సహించడం.
- పాఠశాల – తల్లిదండ్రుల అభ్యసనానికి వేదిక.

**యూనిట్ 2: సమాజంతో కలిసి పనిచేయడం**

- పాఠశాల – సమాజ సంబంధాలను అర్థంచేసుకోవడం
- పాఠశాలలో సమాజం యొక్క పాత్రకు స్థానం కల్పించడం
- పాఠశాల ఒక సామాజిక అభ్యసన స్థానం.

- పాఠశాల యాజమాన్య కమిటీల ద్వారా సమాజ భాగస్వామ్యాన్ని సంస్థాగతం చేయుట.
- పాఠశాల అభివృద్ధి ప్రణాళికలో సమాజం పాత్ర
- స్థానిక నాయకత్వంతో పరస్పర అవగాహన మరియు గౌరవంతో పనిచేయడం.

**యూనిట్ 3: వ్యవస్థతో పనిచేయడం**

- పాఠశాల – విద్యావ్యవస్థలోని ఒక భాగం
- విద్యాధికారులతో/విద్యాపాలకులతో సమర్థవంతంగా పనిచేయడం/ వ్యవహరించడం.
- పాఠశాల స్థాయిలో గల అవసరాలకు, పాఠశాలాభివృద్ధి మధ్య సమతుల్యత.
- స్థానిక వనరులతో, సంస్థలతో ముడిపడి ఉండడం.
- పాఠశాల సముదాయంలో భాగస్వామ్యం, పాలుపంచుకోవడం, మార్పిడి చేసుకోవడం మరియు అనుగుణ్యతను పొందడం.

## ప్రధాన క్షేత్రం – 7 : పాఠశాల నిర్వహణకు నేతృత్వం

ఈ ప్రధానక్షేత్రం పాఠశాల నాయకత్వంలోని పరిపాలన మరియు ఆర్థిక సంబంధమైన విషయాల పై దృష్టి సారిస్తుంది. ఇది సంబంధింత రాష్ట్ర ప్రభుత్వలు ఎప్పటికప్పుడు ఇచ్చే పరిపాలనా సంబంధిత నియమ నిబంధనలను, మార్గదర్శకాలను పాఠశాల నాయకులు అర్థంచేసుకోవటానికి ఉపకరించడమే కాక పాఠశాల యొక్క నిధులు, బడ్జెట్ తయారీ మరియు నిధుల వినియోగానికి సంబంధించిన విషయాలను కూడా అర్థంచేసుకొనుటకు సహాయపడుతుంది. ఒక పాఠశాలకు నాయకత్వం వహించే సందర్భంలో పాఠశాల యొక్క భౌతిక మరియు మానవ వనరులను సమర్థవంతంగా నిర్వహించడం అనేది ముఖ్యం. ఈ విషయంలో ఈ ప్రధానక్షేత్రం పాఠశాల వనరులను ప్రభావవంతంగా నిర్వహించడంలోని అనేక కోణాలను వెలికితీసే ప్రయత్నం చేస్తుంది. పాఠశాల నాయకులు ప్రభావవంతమైన దత్తాంశ సమాచారాన్ని తయారుచేయడంలోనూ తదనుగుణంగా నిర్ణయాలు తీసుకోవడం ద్వాఅర పాఠశాల రూపాంతరానికై నడిపించడానికి ప్రయత్నిస్తుంది కాబట్టి ఈ ప్రధానక్షేత్రం ప్రముఖమైనదిగా గుర్తింపబడుతుంది.

**లక్ష్యం:**

- **ప్రభావవంతమైన పరిపాలన, ఆర్థిక నియంత్రణ, వనరుల నిర్వహణ మరియు దత్తాంశ ఆధారిత నిర్ణయాలు తీసుకోవటం కోసం పాఠశాల నాయకులలో జ్ఞానాన్ని నైపుణ్యాలను అభివృద్ధిచేయటం.**

**యూనిట్–1: పాఠశాల నిర్వహణను అర్థం చేసుకోవటం**

- పాఠశాల పురోగమన రూపాంతరంలో పాఠశాల నాయకుని పాత్రను వెలికితీయుటపాఠశాలకు సంబంధించిన చట్టాలు, పాఠశాల నాయకులను, ఉపాధ్యాయులకు మరియు సిబ్బందికి సంబంధించిన నిబంధనల గూర్చిన (నైతిక ప్రవర్తన, ఉద్యోగ, సెలవు, పెన్షన్ మొదలైనవి) జ్ఞానం.

- ప్రభుత్వానికి సంబంధించిన పాలసీలు, ప్రణాళికలు – పథకాల యొక్క లక్షణాలు, నిబంధనలు – మార్గదర్శకాలను అర్థంచేసుకోవటం మరియు వాటిని పాఠశాల స్థాయిలో తగినవిధంగా అమలుచేయుట.
- సంబంధిత ఉన్నతశ్రేణి అధికారులకు వివిధ అంశాలపై సమాచారం యిచ్చే క్రమంలో దస్త్రాల నిర్వహణ, రూపకల్పన, ప్రత్యేక ప్రస్తావన అంశాలను తెలపటం మొదలైన వాటిపై అవగాహన.
- ఉపాధ్యాయుల యొక్క వార్షిక గోప్య నివేదిక వార్షిక పనితీరు మదింపు నివేదికలను అర్థంచేసుకోవడం.
- ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు సిబ్బంది సమిష్టి కృషితో, పాఠశాల స్థాయిలో ప్రణాళికల అమలుకోసం ఒక జవాబుదారీ వ్యవస్థను తయారుచేయటం.

**యూనిట్–2: పాఠశాల ఆర్థిక వనరులు**

- ఆర్థిక మరియు వనరుల నిర్వహణ యొక్క విశిష్టతను అర్థంచేసుకోవటం.
- బడ్జెట్ మరియు అకౌంట్స్ ఉపకరణాల గూర్చి జ్ఞానం.
- ఆర్థిక సంబంధ విషయాలు మరియు నిధుల వినియోగ నిబంధనల విషయంలో స్వయంప్రతిపత్తి.
- ఉద్యోగుల ప్రయోజనాలైన జీతభత్యములు, ఎరియర్స్, పెన్షన్ లెక్కించడం మొదలగు వాటి గూర్చి ఆర్థిక సంబంధ పద్ధతులను అవగాహన చేసుకోవటం.
- పాఠశాల ఆర్థిక విషయాలైన వివిధ రకాల బిల్లులు (పే, ఎరియర్, వైద్య, కంటింజెన్సీ, వోచర్లు మొదలైనవి) క్యాష్‌బుక్ నిర్వహణ, ఆడిట్, పన్నుల గూర్చి అర్థంచేసుకోవటం.

**యూనిట్–3: భౌతిక మరియు మానవ వనరుల ప్రభావవంతమైన నిర్వహణ:**

- పాఠశాల పరిసరాలను విద్యార్థులకు ఆహ్లాదకరమైన మరియు అభ్యసన ప్రాంతాలుగా తయారుచేయడం.
- పాఠశాలలకు భౌతిక వసతులు మరియు చక్కటి నిర్వహణలోనున్న తరగతి గదులు వుండేలా ప్రభుత్వ శాఖలతోనూ సమాజంతోనూ మంచి సంబంధాలు ఏర్పాటుచేసుకోవటం.
- పాఠశాలలోని ఖాళీస్థలాలను మరియు ఆటస్థలాన్ని అభివృద్ధిచేయటం.
- సమిష్టి భాగస్వామ్య కృషితో పాఠశాలల్లో పిల్లల భద్రతకై ఒక నమూనాను అభివృద్ధిచేసి కావలసిన వనరులను పోగుచేయటం.
- పాఠశాల ప్రక్రియలకోసం, ప్రస్తుత మానవ వనరులు కావల్సినంతమేర లాభించేలా నూతన మార్గాలను అన్వేషించటం.
- మానవ వనరులను సమకూర్చుకోవటం కోసం సహచర పాఠశాలలు, సమాజం మరియు ప్రభుత్వ శాఖలతో అనుసంధానించుట.
- ఉపాధ్యాయుల మరియు సిబ్బంది యొక్క పాలనాపరమైన మరియు ఆర్థిక అవసరతలను చర్చించటం, చర్యలను చేపట్టటం.

**యూనిట్-4: వాస్తవాధారిత నిర్ణయాలు చేయటం కోసం దత్తాంశాలతో కూడిన పాలనా సమాచార వ్యవస్థను ఉపయోగించటం.**

- పాఠశాల పురోగమన రూపాంతరం కోసం వాస్తవాధారిత నిర్ణయాలు తీసుకోవటం అనే ప్రక్రియకై సరియైన దత్తాంశాలను రూపొందించటం మరియు సుస్థిరం చేసుకోవడం పట్ల ప్రాముఖ్యతను అర్థంచేసుకోవటం.
- విద్యార్థుల యొక్క లక్షణాలు మరియు వారి పురోగతి జాడలు తెలుసుకొనుటకు సమాచార ప్రసార సాంకేతిక ఆధారిత దత్తాంశ సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకోవడం.
- విద్యార్థులతో ఫలవంతమైన గ్రేడులు పురోగతిని సుసాధ్యం చేయటానికై అవసరాధారిత అభ్యసన సహాయాన్ని అందించే వ్యవస్థను రూపొందించడం.
- ఉపాధ్యాయులు మరియు సిబ్బంది కోసం క్రమబద్ధంగా అందుబాటులో వుండేవిధంగా వ్యక్తిగత రికార్డులను నిర్వహించడం మరియు సర్వీసు నిబంధనలకు కట్టుబడి విధి నిర్వహణ జరిగేలా చూడటం.
- ఆర్థిక సంబంధమైన దత్తాంశ నిర్వహణ మరియు రికార్డుల నిర్వహణ.
- విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులకు సంబంధించిన ప్రవేశాలు, హాజరు, కార్యక్రమాల సాంవత్సరిక కేలండరు, సిలబస్ ప్రణాళిక, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాలు మరియు ఫిర్యాదులు సలహాలను సమీక్షించుట మొదలైన చర్యలు చేపట్టే ప్రక్రియలకై ఒక వ్యవస్థను రూపొందించడం

# ప్రత్యేకంగా దృష్టిసారించే క్షేత్రాలు

దేశంలోగల వివిధ ప్రాంతాలలో, సందర్భాలలో పాఠశాల విద్యకు సంబంధించిన విషయాల గురించి, ఈ రంగం చర్చిస్తుంది. రాష్ట్రాలు ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక, భౌగోళిక మరి యు విద్యా సంబంధ సవాళ్ళను కేంద్రంగా చేస్తూ ఈ రంగానికి సంబంధించిన విద్యా ప్రణాళిక రూపొందించబడింది. ఇది ప్రత్యేక సందర్భాలలో ఏర్పడే ప్రత్యేకమైన సమస్యలను, సవాళ్ళను (పెద్ద లేదా చిన్న పాఠశాలలో) అధిగమించడానికి తగిన నిర్ణయాలు చేయడం, సమస్యా పరిష్కారానికి సంబంధించిన ప్రక్రియలను అవలంబించే సామర్థ్యాన్ని ప్రధానోపాధ్యాయులలో పెంపొందిస్తుంది.

## ప్రత్యేక క్షేత్రం 1: గిరిజన ప్రాంత పాఠశాలల దిశా నిర్దేశం.

ఈ రంగం, సాంస్కృతికంగా, సామాజికంగా, ఆర్థికంగా విశిష్టత కల్గిన గిరిజన ప్రాంత పాఠశాలల పై దృష్టి సారిస్తుంది. సంబంధిత, అర్థవంతమైన పాఠశాల అనుభవాలను గిరిజన ప్రాంత విద్యార్థులలో కల్పించాలంటే ప్రధానోపాధ్యాయుడు ఆయా విద్యార్థులలో, ఆ సమాజంలో ఉన్న పరి స్థితులు, వారి అవసరాలు, ఆకాంక్షలను గురించిన పూర్తి అవగాహనను కలిగి ఉండాలి. దీనిని దృష్టిలో ఉంచుకొని, ఈ క్రింది విషయాలు చర్చించబడ్డాయి.

- పాఠశాల పనిచేసే సామాజిక సాంస్కృతిక సందర్భాలను అవగాహన చేసుకోవడం.
- ఉపాధ్యాయులు మరియు విద్యాధికారులు పాఠశాల పరిధిలో ఉపయోగించే మూస పద్ధతులను అర్థం చేసుకోవడం.
- గిరిజన విద్యార్థుల అవసరాలను, భాషాపరమైన వైవిధ్యాన్ని అర్థం చేసుకోవడం.
- విద్యార్థుల గైర్హాజరు, ఉపాధ్యాయుల గైర్హాజరు వంటి విషయాలపై పాఠశాల, కుటుంబం, సమాజపర అంశాల ప్రభావాన్ని అర్థం చేసుకోవడం.
- విద్యాప్రణాళిక, పాఠ్యపుస్తకాలు, బోధనా విధానాలు, గిరిజన విద్యార్థుల అభ్యసన అవసరాలను దృష్టిలో ఉంచుకోవడం.
- గిరిజన ప్రాంతంలో పాఠశాల మరియు సమాజం యొక్క సంబంధాలు.
- గిరిజన ప్రాంతంలోని గురుకుల పాఠశాలల యాజమాన్యం, నిర్వహణ.

## ప్రత్యేక క్షేత్రం–2: చిన్న మరియు బహుళ తరగతి పాఠశాలల్లో అభ్యసనకు నేతృత్వం

ఏకోపాధ్యాయ, ఇద్దరు ఉపాధ్యాయులు గల మరియు చిన్న పాఠశాలల్లోని బహుళ తరగతి బోధనలో బహుళ పాత్రలను పోషించే పాఠశాలల ప్రధానోపాధ్యాయులపై ఈ క్షేత్రం దృష్టిని

కేంద్రీకరిస్తుంది. ఈ పాఠశాలలో ఉపాధ్యాయులు తమ పాత్రలు, సందర్భాలు, వనరులు మరియు సమయ సద్వినియోగం గూర్చి పరిమిత అవగాహన కలిగి ఉంటారు. కాబట్టి ఈ క్షేత్రం బహుళ సందర్భాలలో బోధనాభ్యసన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించే సాధికారితను ఇవ్వటంపై దృష్టిసారిస్తుంది.

- స్థానిక మరియు విద్యావ్యవస్థలోని ప్రత్యేకమైన సవాళ్ళను అర్థంచేసుకొనుట.
- సామాజిక - సాంస్కృతిక విభిన్నతలకు ప్రతిస్పందించే సమ్మిళిత వాతావరణాన్ని ఏర్పాటుచేయడం.
- తరగతికి, గ్రేడ్‌కు సరిపోయే పాఠ్యప్రణాళిక, ఉపకరణాలు, అభ్యాసన మూల్యాంకనానికి విధివిధానాలను  అనుసరించుట.
- విద్యార్థుల నిర్వహణ: విద్యార్థుల మధ్య పరస్పర చర్యలు, కూర్చునే విధానం, విద్యార్థులకు సహకారం.
- అభ్యసన సమూహాలు: గ్రేడుల వారీగా, సమవయస్కులచే బోధన మరియు పై తరగతుల వారిచే బోధన.
- బహుళ తరగతి సన్నివేశాల్లో ఉపాధ్యాయులు, విద్యార్థుల సమయాన్ని సద్వినియోగం చేయడం.

## ప్రత్యేక క్షేత్రం-3: క్లిష్టప్రదేశాల పాఠశాలలకు నేతృత్వం నడవడం

భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో వైపరీత్యాలు, ఘర్షణల వల్ల ప్రజల జీవనం అతలాకుతల మవుతుంది. ఈ ప్రాంతాలలోని పాఠశాలల విధి నిర్వహణ పట్ల అస్పష్టత. విద్యార్థులలో భావోద్వేగాల సంఘర్షణ, భయాందోళనలు వంటి ఎన్నో సవాళ్ళను ఎదుర్కొంటున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ప్రధానోపాధ్యాయుడు - విద్యార్థుల హాజరు, సంఘంతో సత్సంబంధాలు, పాఠశాలల్లో వారిని భాగస్వాములను చేయడం వంటి రోజువారీ కార్యక్రమాలకు సంబంధించిన సవాళ్ళను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఈ సవాళ్ళకై కేంద్రంగా రూపొందించబడిన రంగమిది.

- విద్యార్థుల భావోద్వేగ భయాందోళనలను తొలగించే సహకార వ్యవస్థ రూపొందించడం.
- ఒత్తిడిలేని విద్యార్థి కేంద్రీకృత తరగతి వాతావరణాన్ని కల్పించడం.
- అనుకోని సంఘటననుండి రక్షణగా తల్లిదండ్రుల సహకారంతో పాఠశాలకు రక్షణకవచాన్ని  ఏర్పాటుచేయడం.
- సమాజము మరియు రక్షకభటుల నుండి సహకారం తీసుకొని పాఠశాల మరియు విద్యార్థుల ఆసక్తులను భద్రత ను సంరక్షించడం.
- ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఇతర సిబ్బంది వివిధ పరిస్థితులను ఎదుర్కొనే ధైర్యం, అనుకూల దృక్పథాన్ని ప్రోత్సహించుట.
- ప్రస్తుత జీవిత సత్యాలపై  పాఠశాలలో చర్చ - బోధనాభ్యసన ప్రక్రియలో మిళితం చేయడం.

## ప్రత్యేక క్షేత్రం 4: క్లిష్టమైన భౌగోళిక పరిస్థితులు

అధిక వర్షపాతం, ఎడారులు, తీర, కొండ ప్రాంతాలు వంటి క్లిష్టమైన భౌగోళిక పరిస్థితులలో పనిచేస్తున్న పాఠశాలలపై సంవత్సరంలోని కొన్ని ప్రత్యేక కాలాలలో దృష్టి సారించాల్సిన అవసరముంది. సాధారణ పాఠశాల జీవితంపై ప్రభావం చూపే వాతావరణ అంశాలకు అనుగుణంగా పాఠశాల మౌలిక వసతులు కల్పించాలి.

పైన చర్చించిన సవాళ్ళను సమర్థవంతంగా ఎదుర్కొనేలా ప్రధానోపాధ్యాయులను తయారుచేయడం, ఈ రంగం యొక్క లక్ష్యం.

- భౌగోళిక మరియు వాతావరణ మార్పులకు అనుగుణంగా ప్రత్యేకమైన కాలక్రమ పట్టిక తయారీ – అమలు.
- సంఘంలోని నాయకులు, తల్లిదండ్రులతో చర్చలద్వారా పాఠశాలల్లో నిరంతర హాజరు, విద్యార్థుల గైర్హాజరు మరియు విద్యా సంవత్సరం మధ్యలో బడిమాని వేయడం వంటి సమస్యలను నివారించడం.
- పాఠశాల–భౌగోళిక, వాతావరణ సంబంధిత సవాళ్ళకు అనుగుణంగా తగిన నిర్మాణాల ను చేపట్టడం. విద్య, మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన రిజిస్టర్లు, వస్తువులను భద్రపరచడం.
- అతిక్లిష్టమైన వాతావరణ మార్పులకు అనుగుణంగా ఉపాధ్యాయులను, విద్యార్థులను సంసిద్ధులను చేయడం.
- పాఠశాలలో ఎదురవుతున్న సవాళ్ళను ఎదుర్కోవడానికి సమాజ భాగస్వామ్యం.

ప్రత్యేక సందర్భాల్లోని ఇటువంటి ప్రత్యేక సమస్యలు, సవాళ్ళకు పరిష్కారాలను కనుగొనే సందర్భంలో ఈ ప్రణాళికాచట్రం పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సహకారాన్ని అందిస్తుంది.

# విషయ సామాగ్రి అభివృద్ధి

## అనుగుణ్యతలు మరియు సందర్భీకరణ

ప్రతి ప్రధానక్షేత్రం యొక్క మౌళిక అంశాలపై సమగ్ర సమాచారం పొందేందుకు, సులభంగా చదువుకోగలిగే మరియు పరస్పర చర్యలకు అవకాశం వుండే విషయ సామాగ్రి అభివృద్ధి చేయబడుతుంది. వివిధ వనరుల ద్వారా అనేక మాడ్యూళ్ళు తయారుచేయబడుతున్నాయి. రి సోర్స్‌బృందం బృందంగా మరియు వ్యక్తిగతంగా వీటిని బహుళ సందర్భాలుండే పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పంచుకుంటూ సామగ్రిని కష్టమైజ్ చేయాలని రిపెర్టోయిర్ కావలసిన అవకాశం ఇస్తుంది.

- **లక్ష్య నిర్థిష్ట మాడ్యూళ్ళు:** ప్రాథమిక, మాధ్యమిక, మాధ్యమికోన్నత పాఠశాలల ప్రస్తుత, భావిప్రధానోపాధ్యాయుల వివిధ రకాల అవసరాలను గూర్చి ప్రతిస్పందించేందుకు ఇవి ఉపయోగపడతాయి.
- **అంశ నిర్థిష్ట మాడ్యూళ్ళు:** దేశ వ్యాప్తంగానున్న వైవిధ్యభరిత పాఠశాలలు సందర్భానుసారంగా ఎదుర్కొనే సవాళ్ళు, అంశాలను పట్టించుకునేందుకు ఉపయోగపడుతుంది.

ఇందు రాష్ట్రాల నుండి సేకరించబడిన నిజ కేస్‌స్టడీలు కూడా జతచేయబడతాయి. రాష్ట్ర రిసోర్స్ పర్సన్ల సారథ్యంలో జరిగే నిరంతర కార్యశాలల ద్వారా పాఠ్యప్రణాళికా చట్రం మరియు విషయ సామాగ్రి రాష్ట్ర పాఠశాలల నిజ పరిస్థితులకు చేరువ చేయబడుతుంది.

# పాఠశాల నాయకత్వ అభివృద్ధి జాతీయకేంద్రం - న్యూపా

పాఠశాలలు నాణ్యతగల విద్యను ఇవ్వగల ప్రభావ కేంద్రాలుగా రూపాంతరం చెందటానికి మార్పు, నవకల్పనల ప్రక్రియలలో నిమగ్నం కాగల బలమైన మరియు మంచి సమాచార అవగాహనగల నాయకులు తప్పనిసరి. శిక్షణ మరియు అనుభవాల పరస్పర మార్పిడికోసం, న్యూపా ద్వారా పాఠశాల నాయకులు మరియు నిర్వహణాధికారుల మధ్య సాన్నిహిత్యం అవసరమని దీనిని మరింత శ్రద్ధతో చేయవలసియున్నదని గుర్తించడం జరిగింది. ఈ ఆవశ్యకతను ఒక సుస్థిరాభివృద్ధి పద్ధతిలో చేపట్టే \క్ష్యంతో పాఠశాల నాయకత్వ అభివృద్ధి కేంద్రం స్థాపించబడింది.

నాయకత్వ సామర్థ్యాలను సమకూర్చుట ద్వారా పాఠశాలల్లో అభిలషణీయమైన మార్పులను తీసుకురావటమే 'పాఠశాల నాయకత్వ జాతీయ కేంద్రం' (ఎన్.సి.ఎస్.ఎల్.) యొక్క ప్రథమ ప్రాధాన్యతాంశం. ఈ బృహత్కార్యం సాధించడంకోసం ఈ కేంద్రం పాఠశాల నాయకులకు సామర్థ్య నిర్మాణ కార్యక్రమాలను ఏర్పాటుచేయడంలో నిమగ్నమవుతుంది. ఈ కార్యక్రమాలన్నీ వివిధ రాష్ట్రాల పాఠశాల విద్యారంగంలోని విభిన్న సమస్యలు, విషయాలకు అనుగుణంగా రూపొందించబడ్డ పాఠ్యప్రణాళికను ఆధారంగా చేసుకొని నిర్వహించబడతాయి. ఈ కేంద్రం పాఠశాలలు మరియు సంబంధిత వనరుల కేంద్రాల మధ్య అంతర సంబంధాలను ప్రోత్సహిస్తూ, వాటి మధ్య అర్థవంతమైన అనుభవాల మార్పిడి, వినూత్న ఆలోచనలు (లేటరల్ థింకింగ్) మరియు భాగస్వామ్య సమస్యాపరిష్కార సామర్థ్యాల కోసం కృషిచేస్తుంది. వీటితోపాటు ఈ కేంద్రం పాఠశాల నాయకత్వం మరియు పాఠశాల పాలనపై పరిశోధనలను నిర్వహించడం మరియు ప్రోత్సహించడం కూడా చేస్తుంది. ఇది పాఠశాల ప్రధానోపాధ్యాయులు వ్యవస్థలు మరియు సంస్థల్లో వాస్తవ స్థితులను ఆధారంగా చేసుకొని సమస్యలను పరిష్కరించేటట్లుగా ప్రోత్సహిస్తుంది. పాఠశాల విద్యలో నాయకత్వం మరియు పాలనారంగంలోని వివిధ అభివృద్ధులకు యిది ఒక సమాచార భాండాగారంగా కూడా పనిచేస్తుంది.

ఈ నాయకత్వ కార్యక్రమాలు ప్రస్తుత మరియు భావి పాఠశాల ప్రధానోపాధ్యాయుల మరియు నిర్వహణాధికారులతోపాటు, ప్రభుత్వ మరియు ఎయిడెడ్ యాజమాన్యాలలోని ఎలిమెంటరీ నుండి మాధ్యమికోన్నత పాఠశాలల్లోని సీనియర్ ఉపాధ్యాయులను కూడా కలుపుకొని నిర్వహించబడతాయి. పాఠశాల మరియు విద్యా వ్యవస్థలు సమర్థవంతంగా నిర్వహిస్తూ ముందుకు నడిపే దిశలో సంస్థ, గ్రామ, జిల్లా, రాష్ట్ర మరియు కేంద్రస్థాయిల్లో నాయకత్వం రూపొందించడమే ఈ కార్యక్రమం యొక్క సారంగా చెప్పవచ్చు.

**National Centre for School Leadership**
**National Institute of Educational Planning and Administration**
17-B, Sri Aurobindo Marg, New Delhi-110016 (INDIA)
EPABX Nos. : 26565600, 26544800
Fax : 91-011-26853041, 26865180